ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పికి సిబ్బంది ఘనస్వాగతం పలికారు. స్టేషన్ ఆవరణను ఎస్‌పి పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో ఎస్‌ఐ టి.సుధీర్‌ను అభినందించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. విధుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దీపావళి బాణసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. లైసెన్సులు లేకుండా విక్రయాలు జరిపే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్‌పితో పాటు ఏలూరు డిఎస్‌పి ఇ.శ్రీనివాసులు, భీమడోలు సిఐ బి.భీమేశ్వర రవికుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరికి జన నీరాజనం..!

జిల్లాలో ముగిసిన బస్సుయాత్ర
ప్రజాసమస్యలే ఎజెండాగా 12 మండలాల్లో సాగిన యాత్ర
యాత్రకు ఘనస్వాగతం, తొమ్మిదిచోట్ల సభలు
నిర్వాసితుల సమస్యలు, చింతలపూడి ప్రాజెక్టు, ఎర్రకాలువ భూములపై వినతుల వెల్లువ
ఏజెన్సీలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు, ఎల్‌టిఆర్, పోడు భూములకు పట్టాలు కోరుతూ కదలిన జనం
పేద కుటుంబానికి రెండెకరాల భూమి, ఇల్లు నినాదాలతో దద్దరిల్లిన యాత్ర

జంగారెడ్డిగూడెంలో సాగిన యాత్ర(ఫైల్)

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు జనం నుంచి అపూర్వ స్పందన లభించింది. ఎక్కడికక్కడే జనం ఎదురేగి తమ సమస్యలపై యాత్ర బృందానికి వినతులు అందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను సైతం జనం యాత్ర బృందం వద్ద ఏకరువు పెట్టారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో సాగిన ఈ యాత్ర జిల్లాలో సోమవారం నుంచి బుధవారం వరకూ మూడురోజుల పాటు సాగింది. ఏజెన్సీ ప్రాంతం కుక్కునూరులో ప్రారంభమైన యాత్ర వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం, చింతలపూడి, లింగపాలెం, పెదవేగి మీదుగా జిల్లా కేంద్రం ఏలూరుకు చేరుకుని అక్కడనుంచి కృష్ణాజిల్లాలోకి వెళ్లింది. బస్సుయాత్రలో దాదాపు తొమ్మిదిచోట్ల బహిరంగసభలు జరిగాయి. పలుచోట్ల స్వాగత కార్యక్రమాలు కొనసాగాయి. బుట్టాయగూడెం, చింతలపూడిలో జరిగిన విలేకరులు సమావేశంలో యాత్ర రథసారధి వి.శ్రీనివాసరావు ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నతీరు, ప్రజాసమస్యలపై ప్రభుత్వాలు చేస్తున్న నిర్లక్ష్యం తీరును వెల్లడించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేనల దాసోహం ఎందుకు అవుతున్నాయంటూ నిలదీశారు. సిపిఎం చేపట్టిన బస్సుయాత్రకు స్థానిక ప్రజానీకం తిలకం దిద్ది, హారతులిచ్చి ఆహ్వానాలు పలికారు. పోలవరం నిర్వాసితుల పరిహారం సమస్యను యాత్ర బృందానికి బాధితులు వివరించారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన పునరావాస పరిహారం రూ.పదిలక్షలు, భూములకు ఇస్తామన్న రూ.ఐదు లక్షల పరిహారం, 18 ఏళ్ల నిండిన యువతకు రావాల్సిన పరిహారం, నిర్వాసితుల కాలనీలో తాగునీరు, రోడ్లు, వసతుల సమస్యలను యాత్ర బృందం వద్ద బాధితులు ఏకరువుపెట్టారు. నిర్వాసితుల పట్ల ప్రభుత్వ తీరును యాత్రలో పాల్గొన్న నాయకులు ఎండగట్టారు. జీలుగుమిల్లిలో 1200 ఎకరాల గిరిజనుల భూములను సేకరించి ఆయుధ కర్మాగారం ఏర్పాటుకు చేస్తున్న సన్నహాలపైన స్థానిక ప్రజానీకంలో ఆందోళన వ్యక్తమైంది. యాత్ర బృందం వద్ద తమ సమస్యను స్థానిక ప్రజానీకం చెప్పుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. బుట్టాయగూడెం మండలంతోపాటు, ఏజెన్సీలో ఎల్‌టిఆర్ భూములు, పోడు భూములకు సంబంధించి గిరిజనులకు పట్టాలివ్వకపోవడం వంటి సమస్యలు బృందానికి స్థానికులు వివరించారు. కొయ్యలగూడెంలో స్థానికంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయకపోవడం, 30 పడకల ఆసుపత్రిపై నిర్లక్ష్యం వంటి సమస్యలను స్థానికులు బృందం దృష్టికి తెచ్చారు. జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం వంటి మండలాల్లో ఎర్రకాలువ మిగులు భూములు 2500 ఎకరాలను పేదలకు పట్టాలివ్వాలంటూ జనం నినదించారు. ప్రతినిరుపేద కుటుంబానికి రెండు ఎకరాల భూమి, ఇల్లు ఇవ్వాలన్న నినాదాలు యాత్రలో మార్మోగాయి. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో రైతులకు న్యాయం జరగలేదంటూ బాధిత రైతులు వినతిఇచ్చారు. చింతలపూడిలో బస్సు డిపో లేకపోవడం వంటి సమస్యలను సైతం బృందం దృష్టికి తెచ్చారు. లక్షల ఎకరాలకు సాగునీరందించే చింతలపూడి ఎత్తిపోతలను వెంటనే పూర్తిచేయాలంటూ వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదవేగి మండలం విజయరాయిలో కొబ్బరి రైతులు తమసమస్యలను బృందానికి వినతిరూపంలో అందించారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, మెప్మా సిబ్బంది, సిపిఎస్ ఉద్యోగులు ఇలా ఎంతోమంది తమసమస్యలను నాయకులకు విన్నవించి వినతులు అందించారు. జిల్లా కేంద్రంలో ఏలూరులో నిర్మించిన ఆరువేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకపోవడాన్ని నాయకుల తీవ్రంగా తప్పుపట్టారు. పోణంగిలోని టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలించారు. అడవిలా పేరుకుపోయిన పిచ్చిమొక్కలను, దెబ్బతింటున్న ఇళ్లను చూసి నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా సాగిన ఈ యాత్ర జిల్లాలో దిగ్విజయంగా సాగింది. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని యాత్ర బృందం భరోసా ఇచ్చింది. యాత్రకు సిపిఎం జిల్లాకార్యదర్శి ఎ.రవి ఎక్కడికక్కడే ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటూ ముందుకు నడిపించారు. పలుసభల్లో జాతీయ నాయకులు బి.వెంకట్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, ఆశోక్, రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణ, జిల్లా నాయకులు ఎం.నాగమణి, డిఎన్‌విడి.ప్రసాద్, కె.విజయలక్ష్మి, కె.శ్రీనివాస్, పి.కిషోర్, వివిధ మండలాలకు చెందిన సిపిఎం కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'ఉక్కు' బంద్ విజయవంతం

మూతపడిన స్కూళ్లు, కళాశాలలు - బిజెపి విధానాలపై విద్యార్థి, యువజన సంఘాల ఆగ్రహం

ఏలూరులో..

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఫ్యాక్టరీ వద్ద ఉద్యోగులు, ప్రజలు, నేతలు చేపట్టిన నిరసన దీక్షలు వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాలు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ జిల్లాలో విజయవంతమైంది. ఈ సందర్భంగా స్కూళ్లు, కాలేజీలు మూతపడ్డాయి. ఉక్కు ప్రయివేటీకరణను కేంద్ర ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలని, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వేగవంతం చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

ఏలూరు అర్బన్ : జిల్లా కేంద్రం ఏలూరులో పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏలూరులో పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలను మూయించారు. అనంతరం

జంగారెడ్డిగూడెంలో..

నగరమంతా బైక్ ర్యాలీ నిర్వహించి కస్తూరిబా స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కాకినాని, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వరంగ సంస్థలను కూడా ప్రయివేటు పరం చేస్తున్నారన్నారు. విద్యార్థుల బలిదానాల సాక్షిగా ఏర్పడిన విశాఖ ఉక్కును నేడు కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తానని బాహాటంగా ప్రకటిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. విభజన హామీల్లో భాగంగా కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఇప్పటికి రెండుసార్లు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడం వల్ల రాయలసీమలో ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని, దాని ఫలితంగా ఇతరరాష్ట్రాలకు విద్యార్థులు, నిరుద్యోగులు వలసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్షులు ఎం.క్రాంతి, పిడిఎస్‌యు నాయకులు కె.సునీల్, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పిడిఎస్ఒ జిల్లా కార్యదర్శి ఎస్.మోహన్ డిమాండ్ చేశారు. బుధవారం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల పిలుపులో భాగంగా కెజి టు పీజీ విద్యాసంస్థల బంద్ పట్టణంలో విజయవంతంగా సాగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పిడిఎస్ఒ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.మోహన్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌కి సొంతగనులను కేటాయించాలని, స్టీల్ ప్లాంట్‌లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని ఆపాలని, యువతకు భద్రతతో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఒ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, జిల్లా నాయకులు ఎం.రాజా పాల్గొన్నారు.

చింతలపూడి: విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పోరాట కమిటీ చేస్తున్న పోరాటం వెయ్యి రోజులు కావస్తున్న సందర్భంగా అన్ని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బందు మండలంలో విజయవంతమైంది. చింతలపూడి పట్టణంలో ప్రయివేటు విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు, ఎఐఎస్ఎఫ్ నాయకులు కంభం ప్రసన్నకుమార్, ఎఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు పింగుల ప్రసన్న మాట్లాడారు. ఈ బందులో నాయకులు బొల్లవరపు విజయ్, శేఖర్, సాలి అవినాష్, కంభం శ్రీను, కొండ బాబి పాల్గొన్నారు.

నూజివీడులో..

బుట్టాయగూడెం : మండలంలో బంద్ ప్రశాంతంగా ముగి సింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు కె.సిద్దు బుట్టాయగూడెంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.వినయ్, వి.సురేంద్ర, ఎం.బాలు, పి.పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముసునూరు : మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బక్కయ్య మాట్లాడుతూ అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును మోడీ ప్రభుత్వం అమ్మాలని చూడటం దుర్మార్గమన్నారు. ఈ బంద్‌కు వామపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం మండల కమిటీ సభ్యులు పల్లిపాము భవాని, ఆముదాల చినబాబు, బాబూరావు , కొడవలి శ్రీను, కంచర్ల రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : విద్యాసంస్థల బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. పిడిఎస్‌యు, పివైఎల్ విద్యార్థి సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు అజయ్, పివైఎల్ డివిజన్ కమిటీ నాయకులు కట్టం నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకుల కట్టం శ్రీరామరాజు, ఎస్‌కె.షాదీష్, డి.రాజు, పి.నరసయ్య, పిడిఎస్‌యు నాయకులు బి.సాయి, పి.శ్రీను పాల్గొన్నారు.

కలిదిండి : మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా సాగింది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు మూతబడ్డాయి.

నూజివీడు రూరల్: నూజివీడు పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు

బుట్టాయగూడెంలో..

మూతపడ్డాయి. ప్రయివేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా స్కూళ్ళు, కాలేజీలు మూసివేసి బంద్‌కు సహకరించారు.

కొయ్యలగూడెం : మండలంలో బంద్ ప్రశాంతంగా సాగింది. ప్రయివేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా స్కూళ్ళు, కాలేజీలు మూసివేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల కృషి ఫలితమే విశాఖ ఉక్కు అని, దాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్‌యు నాయకులు ఉదయ్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రామ్‌ప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి దిలీప్, ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు సజ్జ నాగేంద్ర, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు కె.లక్ష్మణ, పివైఎల్ నాయకులు ప్రసాద్, విద్యార్థి నాయకులు మురళీ, చందు, శివ, మనోజ్, సతీష్ పాల్గొన్నారు.

ఏలూరును కరువు జిల్లాగా ప్రకటించాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

సరైన వర్షాల్లేక ఎండిపోయిన పంటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య అన్నారు. ఏలూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, విశాఖ ఉక్కు ప్లాంటును పరిరక్షించాలంటూ బుధవారం స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దారయ్య మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం సిపిఐ నిరంతర పోరాటం చేస్తుందని, అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా కమిటీ సభ్యులు ఉయికే నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం వేలేరుపాడు మండల కార్యదర్శి మడివి కామయ్య, సిపిఐ బుట్టాయగూడెం సహాయ కార్యదర్శి దుర్గారావు, ఆకుల దుర్గారావు, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు తెల్లం వీరమ్మ, గుండి నాగరత్నం, కె.సంసోను, కుర్సం సూర్యచంద్రరావు, ఉడత మంగమ్మ పాల్గొన్నారు.

నేడు కలిదిండికి సిపిఎం ప్రజా రక్షణభేరీ బస్సు యాత్ర

ప్రజాశక్తి - కలిదిండి

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ఈనెల తొమ్మిదో తేదీన మండలంలోకి ప్రవేశించనుంది. ఈ సందర్భంగా గుర్వాయిపాలెం నుండి కోరుకొల్లు వరకూ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. ప్రధాన సెంటర్‌లో జరిగే సభలో సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని పార్టీ మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు తెలిపారు. కలిదిండి ప్రధాన సెంటర్‌లో జరిగే సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే గ్రామాల్లో కరపత్రాల పంపిణీ చేశామన్నారు.

ధర్నా చేస్తున్న గిరిజనులు

కుల ధృవీకరణ పత్రాలివ్వాలని ఆదివాసీల ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

వలస ఆదివాసీలకు, గుత్తి కోయలకు కుల ధృవీకరణ పత్రాలు, గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కరుతూ సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కెఆర్.పురం ఐటిడిఎ వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజనులు ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఐటిడిఎ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజా పంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్‌కె.గౌస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ వలస ఆదివాసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో సుమారు 250 గ్రామాల 80 వేల మంది గుత్తికోయలు పోడుభూముల్లో ఎంతోకాలంగా వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారని, నేటికీ వారికి పట్టాలివ్వడంలో కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వం గిరిజనుల కోసం వారి అభివృద్ధి కోసం గిరిజన సంక్షేమం కోసం పనిచేస్తున్నామనే జగన్ ప్రభుత్వం మాటలు ఆచరణలో లేవన్నారు. గౌస్ మాట్లాడుతూ కుక్కునూరు, వేలేరుపాడు తదితర మండలాల్లో వలస ఆదివాసీలు 30 ఏళ్ల నుండి గ్రామాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని అడవిపై ఆధారపడి జీవిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ గిరిజన కమిషన్ వీరికి ఎస్‌టి కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చినప్పటికీ పక్క రాష్ట్రాల నుండి వచ్చి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి జీవిస్తున్నారని వీరిపై స్థానిక అధికారులు వివక్ష చూపుతున్నారని, 21వ అధికరణం ప్రకారం దేశంలో భారతీయ పౌరులుగా ఎక్కడైనా వెళ్లి జీవించొచ్చని, వీరికి ఎస్‌టి కుల ధృవీకరణ పత్రాలివ్వకపోవడం వల్ల వారి పిల్లలు విద్య, ఉద్యోగాలు కోల్పోతున్నారని, ప్రభుత్వ పథకాలు అందడం లేదని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, పాఠశాలలు నిర్మించాలని, తాగునీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్.రామారావు, డి.ముత్యాలరావు, బి.సత్యనారాయణ,జి.ప్రభాకర్, డివిజన్ నాయకులు సోయం చంద్రబాబు, మడకం మల్లేష్, కొండా ప్రకాష్, తిరుమలాపురం సర్పంచి సోడే విజయ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించండి

ప్రజాశక్తి - ఉంగుటూరు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరచి కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు సరిపడు గోనె సంచులు ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కైకరం ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రైతులు, కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమయ్యాయని, ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో అయినకాడికి దళారులకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 75 కేజీల బస్తాకు సాధారణ రకానికి రూ.1637, 'ఎ' గ్రేడ్‌కు రూ.1652 కాగా దళారులు రూ.1280కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. తేమ శాతం పేరుతో రైతులు బస్తాకు రూ.350 నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని బొమ్మిడి, బాదంపూడి గ్రామాల్లో తక్కువ ధరకు దళారులకు అమ్ముకుని రైతులు నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి, తేమ శాతం నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రం వద్ద నిర్ణయించిన తేమశాతం తూకం ఆధారంగానే మిల్లులు వద్ద ధాన్యం దిగుమతి చేసుకోవాలని కోరారు. రవాణాకు సంబంధించి ఈ ఖరీఫ్ నుండి జిపిఎస్ పద్ధతి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, రవాణాకు ఏర్పాటు చేసే వాహనాలకు జిపిఎస్ పరికరాలను అమర్చుతున్నారని, ఒక్కో జిపిఎస్ పరికరానికి రూ.2950 ఖర్చవుతుందని, ఆ మొత్తాన్ని వాహన యజమానులే భరించాలని అధికారులు చెబుతున్నారన్నారు. గత కొనుగోళ్ల సందర్భంగా తగినన్ని వాహనాలు ఏర్పాటు చేయకపోవడంతో వర్షాలకు కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. సొంతంగా ట్రాక్టర్లు ఉన్న రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించుకుంటున్నారని, ప్రభుత్వం చెల్లిస్తున్న రవాణా ఛార్జీలను రైతులే పొందు తున్నారని చెప్పారు. జిపిఎస్ పరికరాలకు అయ్యే ఖర్చు వాహన యజమానులే భరించాలని చెప్పడంతో ఆ భారం రైతులపై పడుతోందన్నారు. జిపిఎస్ పేరుతో ధాన్యం రవాణాకు తగినన్ని వాహనాలు ఏర్పాటు చేయకపోతే రైతులు ఇబ్బంది పడతారని, ట్రాక్టర్ల జిపిఎస్‌కు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కల్లాల నుండే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, జిల్లా కో కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి, పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

మూతపడిన పరిశ్రమలు తెరిపించాలి

ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర డిమాండ్
సహజ వనరులు ప్రజల హక్కు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం
రెండో రోజు జిల్లాలో ఉత్సాహంగా సాగిన బస్సు యాత్ర
యాత్రకు అడుగడుగునా అపూర్వ ఆదరణ
బృందానికి సమస్యలు ఏకరువు.. వినతిపత్రాలు సమర్పణ

ప్రజాశక్తి - భీమవరం/పెనుమంట్ర/తణుకు రూరల్

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర రెండో రోజు పశ్చిమగోదావరి జిల్లాలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. ఈ బస్సు యాత్రకు అడుగడుగునా ఆదరణ లభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో విసుగు చెందిన ప్రజానీకం యాత్రకు ఎదురెళ్లి ఘనస్వాగతం పలికారు. మహిళలు నేతలకు తిలకం దిద్ది హారతులు పట్టి స్వాగతించారు. నరసాపురం నుంచి బుధవారం ప్రారంభమైన ఈ బస్సు యాత్ర పాలకొల్లు, మార్టేరు, తణుకు, తాడేపల్లిగూడెం మీదుగా భీమవరం వరకు సాగింది. ఈ యాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.లోకనాథం, మంతెన సీతారాం నాయకత్వం వహిస్తుండగా రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు, హరిబాబు, ఆర్.శ్రీనివాసరావు, కె.ధనలక్ష్మి, ఆంద్ర మాల్యాద్రి పాల్గొన్నారు. పాలకొల్లు గాంధీబొమ్మ సెంటర్ వద్ద రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్, కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాలకు యాత్ర బృందం పూలమాల వేసి ఘన నివాళులర్పించింది. సగంచెరువు గ్రామంలో ఇళ్ల పట్టాల కోసం పోరాటం సాగిస్తున్న దళితులు, బిసిలు, సంచార జాతుల ప్రజలను బృందం సభ్యులు పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పాలకొల్లులో జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, మార్టేరులో సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, తణుకులో సభకు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్, తాడేపల్లిగూడెంలో సభకు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతలు లోకనాథం, నాగేశ్వరరావు, ధనలక్ష్మి, హరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన జిల్లా పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిందన్నారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తక్షణం తెరిపించాలని డిమాండ్ చేశారు.

తిలకం దిద్ది.. హారతులు పట్టి

నరసాపురంలో ప్రారంభమైన ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు అడుగడుగునా స్వాగతం లభించింది. తీన్మార్ డప్పులు, వాయిద్యాల నడుమ ర్యాలీగా తీసుకెళ్లారు. తణుకులో కల్లుగీత కార్మికుల యాత్ర బృందం సభ్యులు లోకనాథం, హరిబాబు, నాగేశ్వరరావు కార్మికుల మోకులు ధరించారు.

సమస్యలపై ఏకరువు.. వినతుల సమర్పణ

బస్సు యాత్రలో బృందం సభ్యులకు ప్రజానీకం సమస్యలు ఏకరువు పెట్టారు. సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. మార్టేరులో ఆశాలు, అంగన్వాడీలు, విఒఎలు, పారిశుధ్య కార్మికులు, ఆటో వర్కర్లు యూనియన్ సభ్యులు సమస్యలు విన్నవించి వినతి పత్రాలు అందజేశారు. తణుకులో పౌరహక్కుల సంఘం, స్కూల్ స్వీపర్లు, ఆర్‌పిలు, కల్లుగీత కార్మికులు, మున్సిపల్ వర్కర్స్, ఎల్ఐసి ఏజెంట్లు, మెడికల్ రిప్రజెంటేటివ్స్, ఎపి సీడ్స్ మహిళలు వినతిపత్రాలు అందజేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని నేతలు వారికి హామీ ఇచ్చారు.

పాలకొల్లు: ప్రజారక్షణభేరి బస్సు యాత్రలో సిపిఎం నేతలు స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య, బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ సిపిఎం నేతలు వలవల శ్రీరామ్మూర్తి, యర్రా కృష్ణారావు, అరటకట్ల నారాయణమ్మను రాష్ట్ర నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేతలు కె.రాజారామ్మోహన్‌రాయ్, జవ్వాది శ్రీనివాస్, బాతిరెడ్డి జార్జి, దేవ సుధాకర్, యర్రా అజయ్, టి కోటేశ్వరరావు, రాయపరాజు, కవురు పెద్దిరాజు, ఎం.త్రిమూర్తులు పాల్గొన్నారు.

తణుకు రూరల్: సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర పట్టణానికి వచ్చిన సందర్భంగా ఘనస్వాగతం పలికారు. మున్సిపల్‌కార్యాలయం వద్ద నిర్వహించిన సభ సందర్భంగా సీనియర్ నేతలు మల్లిపూడి కృష్ణమూర్తి, గార రంగారావును ఘనంగా సత్కరించారు. వివిధ సంఘాల నేతలు, కార్మికులు, ఉద్యోగులు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డివివిఎస్.వర్మ, సంకు మనోరమ తదితరులు పాల్గొన్నారు.

విధానాలు మార్చుకోకపోతే బిజెపి, వైసిపిలకు గుణపాఠం తప్పదు

భీమవరం సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

భీమవరం: కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక, నిర్బంధ విధానాలు విడనాడకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ హెచ్చరించారు. స్థానిక ప్రకాశం చౌక్‌లో నిర్వహించిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. తొలుత యాత్రకు అంబేద్కర్ సెంటర్లో మహిళలు కోలాటంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో వెంకట్ మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రత్యేక ప్రణాళికతో ప్రజల ముందుకొచ్చిందన్నారు. భీమవరం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకోవడమే తప్ప ఆశించిన మేర అభివృద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు. రైతులు, కార్మికుల పరిస్థితులు ఎలా ఉన్నాయో ఆలోచించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో వ్యవసాయం సంక్షోభంలో ఉందన్నారు. దీంతో రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికుల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందన్నారు. రాష్ట్రంలో 32 లక్షల ఇళ్లు ఇచ్చామని గొప్పలు చెబుతున్న వైసిపి ప్రభుత్వం కేరళ వైపు చూడాలన్నారు. కేరళలో 3.90 లక్షల మందిని గుర్తించి రూ.7.40 లక్షల రుణం ఇచ్చి నిర్మించి గృహప్రవేశాలు చేయడం తగదన్నారు. మోడీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారం కోసం అర్రులు చాస్తున్నారన్నారు.

మోడీ విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విమర్శించారు. టిడిపి, జనసేన కూడా మోడీ భజన చేస్తున్నారని చెప్పారు. వంద శాతం ధరలు పెరిగితే 26 శాతం మాత్రమే వేతనాలు పెరిగాయన్నారు. సిపిఎంకు ఒక్క ఎంఎల్ఎ లేకపోయినా సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడగా స్థానిక నాయకులు డి.కళ్యాణి, శేషపు ఆశ్రియ్య, ఇంజేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేషన్ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - చాట్రాయి

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులన్నీ పంపిణీ చేయాలని బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చిన్నంపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వి.రమేష్‌కు వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం మాట్లాడుతూ చిన్నంపేట గ్రామంలో ప్రజా పంపిణీ వాహనం ద్వారా పంపిణీ చేసే నిత్యవసర సరుకులు కందిపప్పు గత సంవత్సరం నుంచి ఇవ్వటం లేదని, ఈనెలలో పంచదార కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పేద ప్రజలకు బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార సరఫరా చేయాలని కోరారు. గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో మండల స్థాయిలో డిప్యూటీ తహాశీల్దార్ పర్యవేక్షణ ఉండేదని, ఏ నెల సరుకులు ఆనెల క్రమం తప్పకుండా వచ్చేవన్నారు. ఇప్పుడు ఎందుకు రావటం లేదో అర్థం కావడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తేలూరు ప్రసాద్, డి.ఏసుబాబు, కొమ్ము పున్నమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రమేష్‌కు వినతిని అందిస్తున్న వ్యకాస నాయకులు

దుకాణాల స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ వెంకటేశ్వరరావు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

దీపావళి పండుగ సందర్భంగా మందుగుండు షాపులు నిర్వహించే యజమానులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని జీలుగుమిల్లి సిఐ బి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో మందుగుండు సామాగ్రి దుకాణాలు ఏర్పాటు చేసే స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాదారులు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న సర్పంచి గోపాలకృష్ణ

మాజీ సర్పంచి ఔదార్యం

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని ముసునూరు మాలపల్లికి చెందిన చిన్నం దానియేలు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో బుధవారం మాజీ సర్పంచి రేగుల గోపాలకృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. సేవ చేయాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవి, అనిల్, ఏసు పాదం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

23 వరకూ 'పల్లెకుపోదాం'

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలో ఈనెల 8 నుంచి 23వ తేదీ వరకు 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జి.రాణి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బుధవారం సూర్యపల్లి గ్రామ సచివాలయం నుంచి పల్లెకు పోదాం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2019 జూన్ నుంచి నవంబర్ 23 వరకు గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి సచివాలయలో వివరిస్తూ అవగాహన కల్పించేటట్లు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అండర్-19 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీల్లో మండలంలోని బర్రింకలపాడు గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తెలిపారు. తిరుపతిలో జరిగిన వాలీబాల్ క్రీడా విభాగంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు తరపున కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కె.అరవింద్, యు.పవన్, కె.శ్రావణ్, ఎన్.సంతోష్‌లు పాల్గొనగా, ఫైనల్‌లో విశాఖ జిల్లాతో జరిగిన మ్యాచ్‌లో చివరి వరకు పోరాడి ఓటమి చెంది రన్నర్‌గా నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా కబడ్డీ పోటీలలో పాల్గొన్న మడకం సాయితేజ ఉత్తమ ఆటతీరు కనబర్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్(పిడి) వై.రత్నాకర్ తెలిపారు. అండర్-19 పోటీల్లో పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు చేరిన విద్యార్థులను మండల అధికారులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కోర్టు ఆవరణలో డస్ట్‌బిన్ల ఏర్పాటు

ప్రజాశక్తి - చింతలపూడి

పర్యావరణాన్ని కాపాడుకుంటూ, కోర్టు ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో గోద్రేజ్ ఆయిల్ పామ్ కంపెనీ సీతానగరం వారు 6 డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేశారని చింతలపూడి జూనియర్ సివిల్ న్యాయమూర్తి సి.మధుబాబు తెలిపారు. అనంతరం గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ నాగప్రవీణ్ కూమర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే ప్రధానమని గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతలపూడి కోర్టు ఆవరణ, పరిసర ప్రాంతాలలో నూతన డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికే సంస్థ సిఎస్ఆర్‌లో భాగంగా పలు రకాల సేవలను అందిస్తూ విద్యార్థులకు బస్సు పాసులు, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి వైద్య పరీక్షలు, మారుమూల పల్లెల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉందని తెలిపారు. ఇదే క్రమంలో కోర్టు ఆవరణలో నూతన డస్ట్‌బిన్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గోద్రేజ్ వారు అందించిన డస్ట్‌బిన్లు

రక్తమార్పిడి చేసిన చిన్నారితో లైన్స్‌క్లబ్ గవర్నర్ మాణిక్యాలరావు

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 15 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ గట్టు మాణిక్యాలరావు చిన్నారులను పరామర్శించి వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల రక్తమార్పిడికి అవసరమయ్యే ఫిల్టర్ సెట్‌లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి రెడ్‌క్రాస్ ద్వారా మంచి సేవా కార్యక్రమాలను చేస్తున్నారని తెలిపారు. తలసేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు 40 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత రత్న కుమారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి.సీతారాం, డాక్టర్ ఆర్ఎస్ఆర్ వర ప్రసాద్ రావు, లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ తకరాల వేణు, సిహెచ్.అవినాష్ రాజు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జాతీయస్థాయి పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు ట్రిపుల్ ఐటీకి చెందిన విద్యార్థులు కేరళలోని యూనివర్సిటీ ఆఫ్ కేరళలో ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయస్థాయి అంతర విశ్వవిద్యాలయాల బాస్కెట్‌బాల్ పోటీలకు వెళ్లనున్నట్లు డైరెక్టర్ జివిఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఆర్‌జెయుకెటి పరిధిలోని నూజివీడులో 5, ఇడుపులపాయలో 2, ఒంగోలులో 3, శ్రీకాకుళంలో 2, మొత్తం 12 మంది విద్యార్థులు హాజరవుతారని తెలియజేశారు.

భూమిపై శాశ్వత హక్కు కల్పించేందుకే 'జగనన్న భూ రక్ష'

సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి - మండవల్లి

నివాసముంటున్న భూమిపై శాశ్వత హక్కు కల్పించే విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 'జగనన్న భూ హక్కు భూ రక్ష' అనే పథకాన్ని తీసుకొచ్చారని డిఎల్‌పిఒ కె.పూర్ణచంద్రరావు తెలిపారు. బుధవారం మండలంలోని గన్నవరం సచివాలయంలో ఆయన కార్యదర్శులు, ఇంజనీరింగ్ సర్వే సచివాలయం సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ స్వామిత్వ సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. వంద సంవత్సరాల క్రితం సర్వే జరిగిందని, మళ్లీ ఇప్పుడు జగనన్న సర్వే ఆఫ్ ఇండియా వారితో ఎంఒయు అవ్వడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామాల్లో గ్రామకంటంలో నివాసముంటున్న స్థలాలను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిర్దిష్టంగా భూమి ఎంత ఉందో తెలిపి, గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసి, వారికి డాక్యుమెంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండవల్లి మండలంలోని ఎనిమిది గ్రామాలలో రెండు దఫాలుగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్వామిత్ర సర్వే జరుగుతుందన్నారు. సర్వే చేసే క్రమంలో అభ్యంతరాలు తలెత్తితే డిప్యూటీ తహశీల్దార్, ఇఒపిఆర్‌డితో కూడిన కమిటీ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. పూర్తిస్థాయిలో సర్వే అయిన అనంతరం గ్రామంలో ఎంత మంది అయితే డాక్యుమెంట్ లేని పేదలు ఉన్నారో వారందరికీ ఆ భూమిపై హక్కు కలిగించేలా డాక్యుమెంట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించి త్వరితగతిన సర్వే పూర్తయ్యేల సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువ పిఆర్‌డి ఆనంద్ బాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి పథకాల లబ్ధిని వివరిస్తున్న టిడిపి నేతలు

ఇంటింటా టిడిపి పథకాల ప్రచారం

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని గుడిపాడు గ్రామంలో ఇంటింటికీ తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అందే సంక్షేమ పథకాలను తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు వివరించారు. 'బాబుకు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ' ట్యాబ్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేస్ టు ప్రాజెక్ట్‌ని పూర్తి చేసి మండలంలోని అన్ని గ్రామాలకు నీరు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, బూత్ ఇంచార్జిలు కొల్లి ప్రసాద్ ,మందలపు పండు, రాజేష్ పాల్గొన్నారు.

నిరంతర యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

నిరంతర యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక, భౌతిక స్థిరత్వం సాధ్యమని ప్రేమాలయం వృద్ధాశ్రమ కమిటీ ఛైర్మన్, ధ్యాన గురువు వెంకటేష్ తెలిపారు. బుధవారం ఏలూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపంలో జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన యోగాసనాల పోటీల ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా వెంకటేష్ ప్రసంగించారు. బాల్యదశ నుంచి యోగాసాధన అలవర్చుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠ్యాంశాల్లో యోగా విద్యను కూడా జోడించి బోధించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటాదన్నారు. జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ఈ అసోసియేషన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌కు అనుబంధంగా తమ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. జాతీయ యోగా శిక్షకులు కెఎన్ఎ.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బాలబాలికలకు యోగాసాధనలో మెలకువలను వివరించారు. డాక్టర్ జిఎస్.ప్రసాద్, డాక్టర్ యలమంచిలి రామకృష్ణ ప్రసాద్, మానవత ఏలూరు విభాగం ఛైర్మన్ అడుసుమిల్లి నిర్మల, ఏలూరు యోగా అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్.శివ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ యోగాసన ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు.

మొక్కలు నాటిన కమిషనర్

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు నగరపాలక సంస్థలో ప్రపంచ పట్టణ ప్రణాళికా దినోత్సవం సందర్భంగా కమిషనర్ వెంకట కృష్ణ, అడిషనల్ కమిషనర్ బాపిరాజు, ఎసిపి తిరుపతిరావు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు సాంబశివరావు, నాగమల్లేశ్వర రావు, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు నగరపాలక సంస్థ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

మొక్కలు నాటుతున్న కమిషనర్

వైసిపి పాలనపై ప్రజల్లో విశేష స్పందన

'గడపగడపకూ మన ప్రభుత్వం' వంద రోజుల ర్యాలీలో ఎంఎల్ఎ బాలరాజు

ప్రజాశక్తి - టి.నరసాపురం

వైసిపి పాలనపై ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందని పోలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు తెలిపారు. నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు పూరైన సందర్భంగా స్థానిక జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో బుధవారం బొర్రంపాలెం అడ్డరోడ్డు నుంచి టి.నరసాపురం వరకు మోటార్ సైకిల్, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రంపాలెం గ్రామంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఘంటా పద్మ ర్యాలీలో పాల్గొని బాలరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ర్యాలీలో నాయకులు మల్లుకుంట, బొర్రంపాలెం, టి.నరసాపురం గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ర్యాలీకి అడుగడుగునా స్థానికులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బాలరాజు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకు అందుతున్నాయని తెలిపారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. నాడు-నేడు ద్వారా విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పు తెచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు, మండల కన్వీనర్ శ్రీను రాజు, ఎంపిపి డి.లక్ష్మి వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్‌పి చైర్మన్

నేరాలు - ఘోరాలు

రోడ్డుపై నిలిచిన లారీ

రాకపోకలకు అంతరాయం

నూజివీడు రూరల్ : మండలంలోని జంగంగూడెం-మర్రికుంట ప్రధాన రహదారిలో అడ్డుగా లారీ ఇరుక్కుపోవడంతో రాకపోకలకు బుధవారం అంతరాయం ఏర్పడింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు గొర్రెలు రావడంతో వాటిని తప్పించే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగటం వలన, కురుస్తున్న వర్షాలకు లారీ ఇరుక్కుపోయినట్లు తెలిపారు. సమీపంలోని పామాయిల్ తోటలో నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.

పట్టుకున్న రేషన్ బియ్యం

432 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

జంగారెడ్డిగూడెం : అక్రమంగా నిల్వ చేసిన 432 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ వైవి.లక్ష్మి కుమారి తెలిపారు. బుధవారం స్థానిక మారుతీ నగర్‌కు చెందిన అత్యంరూప నాగ వెంకట సత్యనారాయణ గుప్తా (కిరాణా వ్యాపారి) ఇంటివద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 432 కేజీల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్ 6ఎ, 7(1) ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో విఆర్ఒ శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
యాడ్స్ డిజైనర్:
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసి,
తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి పేజీమేకర్/క్వార్క్ ఎక్స్‌ప్రెస్,
ఫోటోషాప్‌లో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 249-256/General/2023-24, Dated. 06-11-2023
The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for "Construction of CC Road, BT Road, Drains, Construction of Shop Rooms, Balance Work at Ward Sachivalayam, Supply and Delivery of CCMS Boxes and Automatic Waste Processing Plant in Municipal Corporation, Eluru" Total No of works is 8 with an amount of Rs. 94.75 Lakhs.
Tender schedules are available on e-procurement market place from 09-11-2023. Last date of receipt of tenders is 15-11-2023. Further details can be seen at e-procurement market place at www.apeprocurement.gov.in or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).
Sd/- COMMISSIONER
MUNICIPAL CORPORATION, ELURU

మెరుగైన ఫలితాల కోసం కృషి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల హాజరు శాతం, ఆటలు, విద్యలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణతో కృషి చేయాలని డివైఇఒ సేవియా తెలిపారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హైస్కూల్ ఆవరణలో డివిజన్ జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎడ్యుకేషన్ చీఫ్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వీడియోను ఉపాధ్యాయులు తిలకించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

పట్టణ పరిధిలోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 వ తేదీ నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి బిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, వ్యాసరచన, పాటలు, డాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. గ్రంథ పఠనం వల్ల ప్రపంచ విజ్ఞానం పొందవచ్చునని తెలియజేశారు.

సచివాలయ శిలాఫలకం ప్రారంభిస్తున్న డిఎన్ఆర్

సచివాలయాలే గ్రామానికి పట్టుకొమ్మలు

రూ.43.60 లక్షలతో సచివాలయ నిర్మాణం

ప్రజాశక్తి - ముదినేపల్లి

సచివాలయాలు గ్రామానికి పట్టుకొమ్మలని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని బొమ్మినంపాడులో రూ.43.60 లక్షల నిధులతో మంజూరై నిర్మితమైన నూతన సచివాలయ భవనమునకు ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణతో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, శిలాఫలకమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర సీనియర్ నాయకులు సయ్యపుగుర్రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి చొప్పర్ల సునీత, మండల పార్టీ అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు శీలం రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం : మండలంలోని శ్రీహరిపురం పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టామని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరావు తెలిపారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లను బుధవారం ఆయన ప్రారంభించారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ, ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర వైసీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి చొప్పర్ల సునీత, మండల అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు శీలం రామకృష్ణ, మాజీ ఎఎంసి ఛైర్మన్ బొర్రా శేషుబాబు, గ్రామ అధ్యక్షులు గణేషుల సురేష్, పంచాయతీ కార్యదర్శి గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది
MAILA KUMARA SWAMY అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.28-02-2014న L7635778 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరుచేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.2-11-2023న మా ఇంటి నుండి నరసాపురం పట్టణం, మెయిన్‌రోడ్‌కు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతు న్నాను.
MAILA KUMARA SWAMY
S/o. MAILA VENKATESWARLU
D.No. 1-123, Pedamainavani Lanka
Thurputallu Post, Narasapuram (M)
West Godavari Dist, A.P.

మహారాజశ్రీ స్పెషల్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో
C.C. No. 853/2020
Between:
Matta Satish ...Complainant
AND
Pydimukkala Jithendra Veera Venkata Naidu ...Accused
నిందితుడి హాజరు నిమిత్తం సెక్షన్ 82 CRCPC ప్రకారం వేయించిన ప్రకటన
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంథము నందు ముద్దాయి పైడిముక్కల జితేంద్ర వీర వెంకటనాయుడు, S/o. వీరవెంకట సత్యనారాయణమూర్తి, హిందూ, పురుషుడు, వయస్సు 28, బిజినెస్, డో.నెం. 12-12-7/1, LIC by AP, H.B.Colony, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా వారికి ఎన్.బి.డబ్ల్యూ. వారెంటు జారీ కాబడి పై నెంబరు కేసులో U/S 138 of NI Act క్రింద కేసు నెంబరు CC No. 853/2020 లో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుసరించినారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. సదరు కేసు నందు మీకు సమను అమలు కాబడి తరువాత మీరు పరారిలో ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై శ్రీ కోర్టు వారి ఎదుట ది. 11-12-2023వ తేదీలో కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల పోలీసు వారి ద్వారా NBW లు అమలు పరచబడును అని తెలియజేయడమైనది.
ఎన్.హరీష్‌నాయుడు
ఫిర్యాదు తరుపు అడ్వకేట్
తణుకు, సెల్:9293222187
తణుకు
09-11-23